# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA
Good Life. Great Mission.

# బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

## మాఫీ లభ్యత

కంప్రెహెన్సివ్ డెవలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ

## NFOCUS సర్వీస్ కోడ్‌లు

**బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్- ఏజెన్సీ** 1796

## సర్వీస్ నిర్వచనం

బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ అనేది ఒక స్వల్ప-కాలిక హాబీలిటేటివ్ సర్వీస్, ఇంట్లో ఒంటరిగా ఉండలేని, పునరావృతమయ్యే తీవ్రమైన మానసిక సమస్య లేదా ప్రవర్తన కారణంగా సాధారణంగా చేసే రోజువారి కార్యకలాపాలు లేదా ఉద్యోగం చేయలేని పాల్గొనేవారికి అందిస్తారు.

## ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌లో ఇవి ఉంటాయి:

1. పాల్గొనేవారి కోసం హాబిలిటేటివ్ సర్వీసులు, ఎవరికి అయితే:
   a. పునరావృతమయ్యే మానసిక ఆరోగ్య సమస్యను అనుభవించేవారికి; లేదా
   b. పునరావృతమయ్యే తీవ్రమైన బిహేవియరల్ ఇబ్బందులను ఎదురుకునే వారికి; మరియు
2. రోజువారి జీవనం, ఆరోగ్య నిర్వహణ, మరియు పర్యవేక్షణ కార్యకలాపాలలో మద్దతు అందిస్తుంది.

C. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ ఒక నివాసయోగ్యమైన సర్వీస్ మరియు దీనిలో హాబిలిటేషన్ కార్యక్రమాలను తప్పకుండా చేర్చాలి. వ్యక్తిగత హాబిలిటేషన్ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలి, మరియు సర్వీసును అందించే ప్రతిసారి డేటాను రికార్డ్ చేయాలి.

D. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌కు ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను కేవలం పాల్గొనేవారి ఇంటిలో మాత్రమే అందించాలి.
2. ప్రొవైడర్, పాల్గొనేవారితో వారి ఇంట్లో సర్వీసును అందించాలి.
3. ఈ సర్వీసును అనుమతించడానికి ముందు ఈ సర్వీస్ కోసం DDD క్లినికల్ టీమ్ అభ్యర్థనలను ఆమోదించాలి మరియు ఈ సర్వీస్ వినియోగం పై నిరంతర పర్యవేక్షణను అందించాలి.
4. పాల్గొనేవారు బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను ఇతర డే సర్వీసులతో కలిపి పొందవచ్చు, అయితే మొత్తంగా అన్నీ వారానికి 35 గంటలను మించరాదు. సోమవారం ఉదయం 12:00 నుండి ఆదివారం రాత్రి 11:59 వరకు ఒక వారంగా నిర్వచించబడుతుంది. ఇతర డే సర్వీసులు:

a. అడల్ట్ డే;
b. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్;
c. డే సపోర్ట్‌లు;
d. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
e. ప్రీవొకేషనల్;
f. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్;
g. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యుయల్;
h. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఫాలో-ఎలాంగ్; మరియు
i. వొకేషనల్ రీహాబిలిటేషన్ జాబ్ సీకింగ్ మరియు జాబ్ కోచింగ్.

5. రెసిడెన్షియల్ హాబిలిటేషన్‌ను అందుకుంటున్న పాల్గొనేవారికి మాత్రమే బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ లభిస్తుంది.
6. పాల్గొనేవారు థెరాప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్, ఇండిపెండెంట్ లివింగ్, లేదా సపోర్టెడ్ ఫ్యామిలీ లివింగ్ అందుకుంటున్నప్పుడు బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను ఉపయోగించరాదు.
7. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ కోసం రేటులో రవాణా ఖర్చు చేర్చబడదు.
8. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌లో పబ్లిక్ ఎడ్యుకేషన్ ద్వారా లభించే ఏదైనా సర్వీస్ లేదా సర్వీసులో భాగం ఉండదు:

a. ఆఫ్టర్-స్కూల్ పర్యవేక్షణ మరియు ఎండాకాలం విరామాలు, షెడ్యూల్ చేసిన స్కూల్ సెలవులు, మరియు టీచర్ ఇన్-సర్వీసు వంటి స్కూల్ సెషన్ లేని సమయాల్లో పగటిపూట సర్వీసులతో సహా స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమాలు;
b. ఎంచుకున్న స్కూల్ (పబ్లిక్, ప్రైవేట్, లేదా హోమ్)తో సంబంధం లేకుండా పాల్గొనే వారి కోసం స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసిన స్కూల్ గంటలలో; మరియు
c. అందించే లేదా లభించే విద్యా సర్వీసుల గంటలు, వారానికి 35 గంటల డే సర్వీసుల మొత్తంలో చేర్చబడతాయి.

9. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ పాల్గొనేవారి అవసరం పై ఆధారపడుతుంది, దీనిని DDD క్లినికల్ టీమ్ ఎల్లప్పుడూ అంచనా వేస్తుంది.
10. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్, మెడిక్‌ఎయిడ్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసులకు ఓవర్‌ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ అవ్వకూడదు.

E. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ ప్రతి సందర్భానికి 90 క్యాలెండర్ రోజులకు మాత్రమే పరిమితం అవుతుంది. ప్రతి సందర్భానికి అదనపు గంటలను DDD సెంట్రల్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదించాలి.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్‌ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్‌ల ప్రొవైడర్‌ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్‌ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను DD ఏజెన్సీ ప్రొవైడర్‌చే అందించవచ్చు.

1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

a. పాల్గొనేవారితో కలిసి పని చేసే ఉద్యోగులను నియమించడం మరియు పర్యవేక్షించడం;
b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

C. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ స్వీయ-నిర్దేశం కాదు.
D. పాల్గొనేవారి బంధువు, కానీ సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాకుండా ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే వారు బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను అందించవచ్చు. ఈ సర్వీస్ కేవలం ఏజెన్సీ ప్రొవైడర్ నుండి మాత్రమే అందించబడుతుంది కాబట్టి, బంధువు తప్పనిసరిగా ఏజెన్సీ ప్రొవైడర్ ఉద్యోగి అయ్యి ఉండాలి.
E. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ కోసం ఆపరేషనల్ ఎలక్ట్రానిక్ విజిట్ వెరిఫికేషన్ (EVV) సిస్టమ్ అవసరం, ఇది సర్వీస్ అపాయింట్‌మెంట్‌ల చెక్‌ఇన్ మరియు చెక్‌ఔట్‌లను ఎలక్ట్రానిక్‌గా అనుమతిస్తుంది. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ ప్రొవైడర్‌లకు EVV సిస్టమ్ కోసం కంప్యూటర్ నైపుణ్యాలు మరియు సాంకేతికతకు ప్రాప్యత అవసరం.

## రేట్లు

A. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను పాల్గొనేవారి వార్షిక స్వతంత్ర బడ్జెట్ మొత్తం నుండి కొనుగోలు చేయాలి.
B. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ గంటల ప్రకారంగా రీయింబర్స్ చేయబడుతుంది.
C. DD రేట్లు DD ప్రొవైడర్ వెబ్‌పేజీపై జాబితా చేయబడతాయి.

1. ఒక సమయంలో కేవలం ఒక ఫీజు షెడ్యూల్ మాత్రమే అమలులో ఉంటుంది.
2. ప్రతి షెడ్యూల్‌కు ప్రారంభ తేదీ ఉంటుంది; ఫీజు షెడ్యూల్ ఇకపై చెల్లుబాటు కానప్పుడు ముగింపు తేదీ జోడించబడుతుంది.